నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా నేడు అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ రాకేష్ గౌడ్ తెలిపారు. 11 కేవీ పద్మావతి నగర్ ఫీడర్ బోరబండ ఎస్ఎస్ పరిధిలోని జేకే పాయింట్ హోటల్ సమీప ప్రాంతం, రాణా ప్రతాప్ నగర్ ప్రాంతం, రాధాకృష్ణ సొసైటీ, థామస్ స్కూల్ వద్ద, శివబస్తీ ఏరియా, కొత్తూరి సీతయ్య నగర్, దర్గా ఏరియా, అల్లాపూర్ ప్రాంతాల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ ఉండదన్నారు.

బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో..

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీ నగర్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం గురువారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాందేవ్‌రావు హాస్పిటల్, ఆకార్ ఆషా హాస్పిటల్, శివానంద రిహాబిలిటేషన్ సెంటర్, బిగ్ సీ మొబైల్స్, కళ్యాణ్ జ్యువెలర్స్, విజేత సూపర్ మార్కెట్ ప్రాంతాలు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు మూసాపేట్ వార్డు ఆఫీస్, గూడ్‌షెడ్ రోడ్డు, యాదవ బస్తీ, అంబేడ్కర్‌నగర్, ఎస్పీ నగర్, జేపీ నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం, పక్కన ఎమ్మెల్యే కృష్ణారావు

ఖబరస్థాన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

అల్లాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్‌తో కలిసి మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టర్ మనూచౌదరిని బుధవారం కలిశారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, యూసుఫ్ నగర్‌లోని ఖబరస్థాన్ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయాలని, అక్కడ ఆధునిక వసతులతో అభివృద్ధి పనులు చేపట్టాలని విన్నవించారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, సఫ్దర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, పద్మావతి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జావీదుద్దీన్, నజీర్ పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ ఎంఐజీ 596 వద్ద తాగునీటి పైపులైన్లకు, ఆంజనేయనగర్ శారదా డిగ్రీ కళాశాల సమీపంలో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల పనులకు బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సలోమి, రాజేష్ రాయ్, పాతూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 35, వంకాయ 45, బెండకాయ 55, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 50, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 23, బీన్స్ 35, క్యారెట్ 60, గోబి పువ్వు 30, దొండకాయ 60, చిక్కుడు కాయ 60, గోరు చిక్కుడు 60, బీట్‌రూట్ 35, క్యాప్సికం 55, ఆలుగడ్డ 27, కీర 20, దోసకాయ 28, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 40, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 12-15, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న డీసీ ఇస్లావత్ సేవ

ఉద్యోగులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలని జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ సేవ అన్నారు. ఎస్ఎఫ్ఏ అరుణ్‌కుమార్ అనారోగ్యంతో చనిపోవడం పట్ల బాధగా ఉందన్నారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి బుధవారం సర్కిల్ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హెల్త్ అండ్ శానిటేషన్ ఉద్యోగులు సమకూర్చిన రూ.52వేలు బాధిత కుటుంబ సభ్యులకు డీసీ అందజేశారు. కార్యక్రమంలో ఏఎంవోహెచ్ డా.కె.కార్తీక్, ఏఎంసీ టీకే ప్రభాకర్, శానిటేషన్ సూపర్ వైజర్ కె.నీరంజన్‌రావు, జవాన్లు షేక్ అహ్మద్, యాదగిరి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



ఝాన్సీ లక్ష్మీబాయికి నివాళి

వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని బుధవారం కేపీహెచ్‌బీలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణ వీరమహిళ విభాగం చైర్మన్ మండపాక కావ్య, భాగ్యలక్ష్మి, పద్మజ, ముంతాజ్, శిరీష, దీపిక, శ్రావణి, రేవతి తదితరులు

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి)



వినాయకనగర్‌లో..



బాలానగర్ కూడలి నుంచి పోలీస్‌స్టేషన్ వైపు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న చెత్త కుప్పలు



రాజుకాలనీలో రోడ్డు పక్కన ఉన్న చెత్త

పారిశుధ్యం పడక!

బాలానగర్‌లో రోడ్ల పక్కనే చెత్త కుప్పలు

- పట్టించుకోని జీహెచ్‌ఎంసీ అధికారులు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు

కూకట్‌పల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలోనే ఇండస్ట్రియల్ జోన్‌గా పేరుగాంచిన బాలానగర్‌లో పారిశుధ్యం పడకేసింది. అటు ప్రధాన రహదారులు.. ఇటు అంతర్గత రహదారుల్లో ఎక్కడ చూసిన రోడ్ల పక్కన చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. రోడ్ల పక్కన వేసిన చెత్త కుప్పలను జీహెచ్‌ఎంసీ శానిటేషన్ విభాగం అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీలు కంపు కొడుతున్నాయి. అధికారులు స్పందించి చెత్త కుప్పలు తొలగించాలని పలువురు కాలనీవాసులు కోరుతున్నారు.

కంపు కొడుతున్న కాలనీలు..

బాలానగర్‌లో డివిజన్‌లోని రాజుకాలనీ, వినాయకనగర్, బాలానగర్ ప్రధాన రహదారితో పాటు పలు కాలనీల్లో ఎటు చూసిన చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో ఎవరైనా చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరించారు. అయినా కొందరు స్థానికులు వినడం లేదు. ఇంటి ముందుకు వచ్చే చెత్త వాహనాలకు ఇవ్వకుండా రోడ్లపైనే పారబోస్తున్నారు. కొందరు చేసే ఈ పనుల వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోగాల బారిన పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జీహెచ్‌ఎంసీ శానిటేషన్ అధికారులు స్పందించి కాలనీల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించాలని, అదే విధంగా రోడ్లపై చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శేరిలింగంపల్లిని అగ్రగామిగా నిలబెడతాం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- రూ.1.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హైదర్‌నగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ప్రగతినగర్ మెయిన్ రోడ్డు, సమతానగర్ కాలనీలో రూ.కోటి 83లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం ప్రగతినగర్ మెయిన్ రోడ్డు, సమతానగర్ కాలనీలో రూ.1.83కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. కొంతమంది స్వార్థపరులు జీఓలు లేకుండానే 60, 100 అడుగుల రోడ్లుగా చూపించి 30 అంతస్తుల భవనాలు నిర్మించి అమ్ముకుని వెళ్లిపోయారని ఎమ్మెల్యే మండిపడ్డారు. దీనివల్ల జేఎన్టీయూ-ప్రగతినగర్ మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.



సమతానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్ డివిజన్‌లో 90శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలబెడుతున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం పరిధిలోని 39 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. రూ.16,63,500 విలువైన చెక్కులను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మురుగు సమస్యను పరిష్కరిస్తాం

కూకట్‌పల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ పరిధిలో మురుగునీరు రోడ్లపై పారకుండా చూస్తామని, మురుగు సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని చెరబండనగర్ కాలనీలో కార్పొరేటర్ స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తరచూ మురుగు నీరు పొంగి రోడ్లపైకి వస్తుందని, కొన్ని కాలనీల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేదని స్థానికులు వివరించారు. వెంటనే కార్పొరేటర్ జలమండలి అధికారులతో మాట్లాడారు. కాలనీలోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అనిల్, కాలనీ కార్యదర్శి సీహెచ్ సాగర్, జగన్, కిట్టు, శ్యామ్, రుబేన్, రంగంపేట శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెరబండరాజు కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి



కలెక్టర్ మనుచౌదరికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

ఎన్టీఆర్ స్కూల్ నిర్మాణానికి అడ్డంకులు తొలగించండి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్‌లో ఎన్టీఆర్ స్కూల్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం కలెక్టర్ మనుచౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పలువురు అసోసియేషన్ల సభ్యులతో కలిసి కలెక్టర్‌ను కలిశారు. ఎన్టీఆర్ స్కూల్ నిర్మాణం కోసం పునాదులు వేశామని, హౌసింగ్ బోర్డు స్థలం జీహెచ్‌ఎంసీకి కేటాయిస్తే అక్కడ పనులు నడుస్తాయన్నారు. పాఠశాల నిర్మాణం పూర్తయితే పేద పిల్లల చదువుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, వసంతనగర్, సర్దార్‌పటేల్ నగర్‌లలో ఇండ్ల నిర్మాణానికి అనుమతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, కష్టార్జితంతో కొనుగోలు చేసిన స్థలాల్లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా నిలిపివేయడం సబబు కాదన్నారు. నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యర్రా నాగేశ్వరరావు, హనుమంతరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



అబ్రార్‌నగర్‌లో యూజీడీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

యూజీడీ పనులు ప్రారంభం

కూకట్‌పల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌ను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతామని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. బుధవారం 119వ డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట, అబ్రార్‌నగర్‌లో యూజీడీ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీలో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ యాదగిరి, ఇంజనీరింగ్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు ట్రోఫీల ప్రదానోత్సవంలో మాధవరం కాంతారావు, నర్వ పవన్ కుమార్

చిత్రలేఖనం పోటీల విజేతలకు ట్రోఫీలు ప్రదానం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ అభియాన్ కన్వీనర్ నర్వ పవన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ భువన విజయం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో విజేతలకు బుధవారం స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపకుడు మాధవరం కాంతారావు ట్రోఫీలను అందజేశారు. సర్దార్ వల్లభాయ్ గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విఠల్, నాయకులు తోట రమేష్, వినోద్ గౌడ్, అంజిరెడ్డి, స్వర్ణమ్మ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

నాన్‌బోర్డర్స్ క్వార్టర్స్ వదిలి వెళ్లాలి: జేఎన్‌టీయూ

హైదరాబాద్ సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలోని నాన్‌బోర్డర్స్‌కు అధికారులు ఝలక్ ఇచ్చారు. ఎంతోకాలంగా రీసెర్చ్ స్కాలర్స్ క్వార్టర్స్ (ఆర్ఎస్‌క్యూ)లో నివాసముంటున్న వారి పరిశోధన పూర్తయినందున వెంటనే ఖాళీ చేయాలంటూ నాలుగు కుటుంబాల వారికి వర్సిటీ ఉన్నతాధికారులు గత కొంతకాలంగా పలుమార్లు నోటీసులు జారీచేశారు. అయినప్పటికీ సంబంధిత వ్యక్తుల నుంచి స్పందన లేకపోవడంతో వారు ఉంటున్న క్వార్టర్స్‌కు బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. గురువారం నాటికి ఖాళీ చేయని పక్షంలో పోలీసుల సహకారంతో బలవంతంగా పంపించాలని వర్సిటీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు శుక్ర, శనివారాల్లో జేఎన్‌టీయూలో సీఎం పర్యటన ఉండడంతో నాన్‌బోర్డర్స్ కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందు జాగ్రత్తలు చేపట్టినట్లు సమాచారం.

ఇందిరాగాంధీకి ఘన నివాళి



ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ తదితరులు



ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న నగర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్‌లో ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఆమె చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో..

కూకట్‌పల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులి శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని రాజుకాలనీ శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.

తూము వేణు ఆధ్వర్యంలో..

భారతదేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్నపుడు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ధైర్యంగా ముందుకు సాగారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. మూసాపేటలో బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూము వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గొపిశెట్టి రాఘవేందర్, ఎల్లారావు, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై అలసత్వం

- శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు
- జీ ప్లస్ 1కు అనుమతులు తీసుకుని భారీ భవనాలు నిర్మిస్తున్న వైనం
- నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు
- సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



శ్రీరామ్‌నగర్ బీ బ్లాక్ 205లో చేపడుతున్న అక్రమ నిర్మాణం



శ్రీరామ్‌నగర్ బీ బ్లాక్ 351లో మరో నిర్మాణం

మియాపూర్, నవంబరు 19 (ఆంధ్ర జ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల జోరు రోజు రోజుకు పెరిగిపోతోంది. శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ పరిధిలోని శ్రీరాంనగర్ ఏ, బీ బ్లాక్‌లలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుంది. ప్రధానంగా గోపినగర్, ఎన్టీఆర్ నగర్, జర్నలిస్టుకాలనీ, కొండాపూర్, మసీద్ బండ, రాజరాజేశ్వరి కాలనీలలో అక్రమ నిర్మాణాలు అధికంగా వెలిశాయి. జి ప్లస్ 1కు అనుమతులు తీసుకొని 4 నుంచి 7 అంతస్తులు నిర్మిస్తున్నారు. అంతేకాకుండా సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించడం లేదు. నిర్మాణ దశలో తీసుకోవాల్సిన పార్కింగ్, సెట్ బ్యాక్, ఎమినిటీస్, డ్రైనేజీ, నీటి సదుపాయం వంటివి పట్టించుకోకుండా పనులు పూర్తి చేస్తున్నారు. కనీసం నాణ్యత ప్రమాణాలు లేకుండా క్యూరింగ్ లేకుండానే శ్లాబులు వేస్తున్నారు. అక్రమ నిర్మాణం కావడంతో త్వరగా పూర్తి చేయాలన్న తొందరలో శ్లాబ్‌కు శ్లా కు మధ్య వ్యవధి ఇవ్వకుండా నిర్మాణాలు చేపడుతున్నారు.

నోటీసులతో సరిపెడుతున్న వైనం..

ఇప్పటికే సర్కిల్ పరిధిలో దాదాపు 50కి పైగా అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మరోపక్క ఒకటి రెండు భవనాలపై ఫిర్యాదులు రావడంతో వాటిని సీజ్ చేశారు. అయితే సీజ్ చేసిన భవనాల్లోనూ మళ్లీ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇంత జరుగుతున్నా పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ స్లాబ్‌కు రూ.2 లక్షల చొప్పున ఎన్ని అనుమతిలేని స్లాబులు ఉంటే అన్నింటికీ రేటు కట్టి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ షెడ్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణలు లెక్కకు మించి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

రెండు ప్లాట్లకు ఒకే అనుమతి..

రోడ్లను ఆక్రమించి ప్రహరీలు, ఇండ్లు కడుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. డీఎల్ఎఫ్ గచ్చిబౌలిలో రెండు ప్లాట్లకు ఒకే అనుమతి తీసుకొని అడ్డదారిలో అపార్టుమెంట్‌ల నిర్మాణం చేపట్టారు. అయితే వీటిపై ఫిర్యాదు చేసినా టౌన్‌ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు అక్రమ నిర్మాణాలను పట్టిచుకోకపోవడంపై విజిలెన్స్, ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ షేక్ హమీద్‌పటేల్

సమస్యల పరిష్కారానికి కృషి

గచ్చిబౌలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ ప్రేంనగర్ ఏ-బ్లాక్‌లో చెత్త డంపింగ్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి కార్పొరేటర్ షేక్ హమీద్‌పటేల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. చెత్తను తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో అవస్థలు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. రోజువారీగా చెత్త తరలించేలా చర్యలు తీసకోవాలని, నిలిచిపోయిన డ్రైనేజీ పనులు పూర్తిచేయాలని కోరారు. దీనికి స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్, ఎలక్ట్రిల్ అధికారులు నిఖిత, సందీప్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, నాయకులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

తుల్జాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు

గచ్చిబౌలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తారానగర్ తుల్జాభవాని ఆలయంలో కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష కొవ్వొత్తులు, 25 కిలోల ఆవు నెయ్యితో అఖండ దీపం వెలిగించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు వెంకటేశ్వర్లు, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్న పోలీసులు

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

గచ్చిబౌలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ల పరిధిలో రోడ్ల వెంబడి ఆక్రమణలు తొగించారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్లను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, దీంతో పాటు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఆక్రమణలు తొలగించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మసీద్‌బండ నుంచి ఆర్టీసీ డిపో వరకు, చిరాగ్ పబ్లిక్ స్కూల్ నుంచి షైహోం మంగళ వరకు ప్రధాన రహదారిపై ఉన్న పాన్ డబ్బాలు, ఇతర డబ్బాలు తొలగించినట్లు వివరించారు. కొంత మందికి చలానాలు విధించడంతో పాటు డబ్బాలు సీజ్ చేశామన్నారు.



పడిపూజలో పాల్గొన్న రవికుమార్‌యాదవ్

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

గచ్చిబౌలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ ఇజ్జత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, సీనియర్ నాయకుడు రాధాకృష్ణయాదవ్ పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జయప్రకాశ్ నారాయణ

సర్టిఫికెట్లు అందజేత

రాయదుర్గం, వంబరు 19 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఎస్కీ సహకారంతో ఎంజీఐటీ కళాశాలలో జనవరి నుంచి జాతీయ నైపుణ్యాభివృద్ధి పథకం పీఎంకేవీవై 4.0కింద ఏఐ సర్టిఫైడ్ ఇంజనీర్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగాలకు చెందిన సీఎస్ఈ, ఐటీ శాఖల నుంచి మొత్తం 91 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 90 మంది అర్హత సాధించారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్కీలో 90మంది విద్యార్థులకు సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. సమాజ సమస్యలను పరిష్కరించడానికి నైపుణ్యం, జ్ఞానాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యత గురించి వివరించారు.



పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ ఎంఐజీ 596 వద్ద తాగునీటి పైపులైన్లకు, అంజనేయనగర్ శారదా డిగ్రీ కళాశాల సమీపంలో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల పనులకు బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సలోమి, రాజేష్ రాయ్, పాతూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిని అగ్రగామిగా నిలబెడతాం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- రూ.1.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సమతానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 19 (ఆంధ్ర జ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ప్రగతినగర్ మెయిన్ రోడ్డు, సమతానగర్ కాలనీలో రూ.కోటి 83లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం ప్రగతినగర్ మెయిన్ రోడ్డు, సమతానగర్ కాలనీలో రూ.1.83కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. కొంతమంది స్వార్థపరులు జీఓలు లేకుండానే 60, 100 అడుగుల రోడ్లుగా చూపించి 30 అంతస్తుల భవనాలు నిర్మించి అమ్ముకుని వెళ్లిపోయారని ఎమ్మెల్యే మండిపడ్డారు. దీనివల్ల జేఎన్టీయూ-ప్రగతినగర్ మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హైదర్‌నగర్ డివిజన్‌లో 90శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలబెడుతున్నట్లు తెలిపారు.

సుందర వనాలుగా చెరువులు..

మియాపూర్, నవంబరు 19 (ఆంధ్ర జ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 64 చెరువులను సుందర వనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.చెరువుల సుందరీకరణ పనులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. పటేల్‌చెరువు, గంగారం పెద్ద చెరువుల సుందరీకరణలో న్యాయపరమైన చిక్కులతో పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు.



విమల్‌కుమార్‌కు పార్టీ కండువా కప్పుతున్న కేటీఆర్

బీఆర్ఎస్‌లో చేరిన విమల్‌కుమార్

మియాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విమల్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు సూచన మేరకు, చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతారెడ్డి ఆధ్వర్యంలో లింగంపల్లి షాప్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.శంకర్, నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, ముఖ్యులతో కలిసి ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు మిద్దెల మల్లారెడ్డి, సంగారెడ్డి, హరీష్, పార్నంది శ్రీకాంత్, రవీందర్ యాదవ్, గౌస్, బాబు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్ సింధు

ఖైల్‌కాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి, పటాన్‌చెరు నియోజకవర్గాల పరిధిలో ఉన్న భారతీనగర్ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి.కర్ణన్‌ను కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డితో కలిసి ఆయనతో సమావేశమయ్యారు. నిర్మాణాలు, పనుల కోసం కొత్త ప్రతిపాదనలతో వినతిపత్రాన్ని అందజేశారు. ఎల్ఐజీ, ఎంఐజీ కాలనీల్లో రూ.రెండు కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, అన్నమయ్య ఎన్‌క్లేవ్, మ్యాక్ సొసైటీ కాలనీ, ఎంఐజీలలో కోటి రూపాలయతో పార్కుల అభివృద్ధి, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునీకరించాల్సి ఉందని, పలు ప్రాంతాల్లో నూతన పైపులైన్ పనులు చేపట్టాలని కోరారు. రామచంద్రాపురం ప్రధాన రహదారి, రామచంద్రారెడ్డినగర్ కాలనీలో ఇటీవల జరిగిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా డ్రైనేజీ లైన్‌ను స్టార్మ్ వాటర్ డ్రైన్‌లో కలపడంతో సమస్య నెలకొందన్నారు. జాతీయ రహదారికి సమాంతరంగా డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందించారని, జోనల్ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపి ఆమోదం పొందేలా చూస్తానని చెప్పారని కార్పొరేటర్ వివరించారు.



ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



వివేకానందనగర్ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న చంద్రకాంతరావు తదితరులు

ఇందిరాగాంధీకి ఘన నివాళి

హైదర్‌నగర్, నవంబరు 19 (ఆంధ్ర జ్యోతి): మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందగర్ డివిజన్‌లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఆమె చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కూకట్‌పల్లి పరిధిలో..

కూకట్‌పల్లి, నవంబరు 19 (ఆంధ్ర జ్యోతి): బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులి శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని రాజుకాలనీ శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మూసాపేటలో..

భారతదేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్నపుడు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ధైర్యంగా ముందుకు సాగారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. మూసాపేటలో బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూము వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గొపిశెట్టి రాఘవేందర్, ఎల్లారావు, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.



పీజేఆర్ నగర్‌లో ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మారెళ్ల శ్రీనివాసరావు

నిరుపయోగంగా స్వచ్ఛ టాయిలెట్స్

- నిర్వహణ లోపంతో దుర్గంధభరితం
- నీటి సదుపాయం లేకపోవడంతో వినియోగించలేని పరిస్థితి
- శిథిలావస్థకు చేరినా పట్టించుకోని అధికారులు
- మరమ్మతులు చేయాలని కోరుతున్న ప్రజలు

రాయదుర్గం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మల,మూత్ర విసర్జనను అరికట్టేందుకు, వాహనదారులు, ప్రయాణికుల సౌకర్యార్థం జీహెచ్ఎంసీ లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్ల నిర్వహణ అధ్వానంగా మారింది. గచ్చిబౌలిలో పలు ప్రాంతాలు, హెచ్‌సీయూ యూనివర్సిటీ సమీపంలోని అమ్మవారి ఆలయం వద్ద నిర్మించిన స్వచ్ఛ టాయిలెట్స్ నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారాయి. ప్రారంభంలో నిర్వహణ సక్రమంగానే ఉన్నప్పటికీ రాను రాను పట్టించుకోకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. నీరు లేకపోవడంతో దుర్గంధభరితంగా మారడంతో ప్రజలు వీటిని ఉపయోగించడం లేదు. ప్రస్తుతం చెట్లు, వ్యర్థాలతో నిండిపోయి అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తుంది. అధికారులు నిర్వహణను గాలికి వదిలేయడంతోనే ఈ పరిస్థితి దాపురించిందని వాహనదారులు వాపోతున్నారు. నీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



సెంట్రల్ యూనివర్సిటీ అమ్మవారి ఆలయం సమీపంలో అధ్వానంగా మారిన స్వచ్ఛ టాయిలెట్స్



గచ్చిబౌలిలో నిరుపయోగంగా మారిన టాయిలెట్స్

మరమ్మతులు చేయాలి

రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన టాయిలెట్స్ నిర్వహణ లేకపోవడంతో వినియోగించుకోలేక పోతున్నాం. ముఖ్యంగా నీటి సరఫరా లేకపోవడంతో అపరిశుభ్రంగా మారాయి. గచ్చిబౌలిలో రహదారి పక్కన ఉన్న టాయిలెట్స్ వినియోగించడానికి పనికిరాకపోడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

- బి.రాజు, గచ్చిబౌలి

నీటి సౌకర్యం కల్పించాలి

స్వచ్ఛ టాయిలెట్స్‌లో నీటి సదుపాయం లేకపోవడంతో దుర్గంధభరితంగా మారి వినియోగించే పరిస్థితి లేదు. నీటి సదుపాయం కల్పించి వాడుకలోకి తీసుకువస్తే ప్రయాణికులు, వాహనదారులకు సౌకర్యవంతంగా ఉంటుంది.

- ఎన్.లోకేష్, వాహనదారుడు

నాన్‌బోర్డర్స్ క్వార్టర్స్ వదిలి వెళ్లాలి: జేఎన్‌టీయూ



జేఎన్‌టీయూ పాలనా భవనం

హైదరాబాద్ సిటీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలోని నాన్‌బోర్డర్స్‌కు అధికారులు ఝలక్ ఇచ్చారు. ఎంతోకాలంగా రీసెర్చ్ స్కాలర్స్ క్వార్టర్స్ (ఆర్ఎస్ క్యూ)లో నివాసముంటున్న వారి పరిశోధన పూర్తయినందున వెంటనే ఖాళీ చేయాలంటూ నాలుగు కుటుంబాల వారికి వర్సిటీ ఉన్నతాధికారులు గత కొంతకాలంగా పలు మార్లు నోటీసులు జారీచేశారు. అయినప్పటికీ సంబంధిత వ్యక్తుల నుంచి స్పందన లేకపోవడంతో వారు ఉంటున్న క్వార్టర్స్‌కు బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. గురువారం నాటికి ఖాళీ చేయని పక్షంలో పోలీసుల సహకారంతో బలవంతంగా పంపించాలని వర్సిటీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు శుక్ర, శనివారాల్లో జేఎన్‌టీయూలో సీఎం పర్యటన ఉండడంతో నాన్‌బోర్డర్స్ కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందు జాగ్రత్తలు చేపట్టినట్లు సమాచారం.



ప్రముఖ నటుడు రాజేందర్‌ప్రసాద్‌కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేస్తున్న శ్రీనివాసరావు

ఘనంగా కాకతీయ ఇన్‌డోర్ గ్లోబల్ ఫౌండేషన్ వార్షికోత్సవం

నిజాంపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కాకతీయ ఇన్‌డోర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకతీయ డైనస్టీ పేరుతో 12వ వార్షికోత్సవాన్ని బుధవారం బాచుపల్లి కౌసల్య ఫామ్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కార్తీక వనభోజనాలను కూడా ఏర్పాటు చేసి సందడి చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ పొట్లూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నంద కిషోర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నటుడు రాజేందర్‌ప్రసాద్, నిర్మాత బండ్ల గణేష్, అమరావతి పరిరక్షణ వ్యవస్థాపక కార్యదర్శి గాదె తిరుపతిరావుకు జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నటుడు, నిర్మాత డాక్టర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



నాయీబ్రాహ్మణుల ధర్నాకు మద్దతు తెలుపుతున్న భరత్ సింహారెడ్డి

కుల వృత్తులను కాపాడుకోవాలి

పేట్‌బషీరాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : అనాదిగా వస్తున్న కుల వృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని పైప్‌లైన్ రోడ్డు వద్ద బుధవారం 'ఛీప్ అండ్ బెస్ట్ కార్పొరేట్ సెలూన్ హటావో-నాయీబ్రాహ్మణులను బచావో' అనేనినాదంతో ఓమ్ మణికంఠ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్పొరేట్ హెయిర్ సెలూన్లు నాయీబ్రాహ్మణుల సాంప్రదాయ కుల వృత్తిని తీవ్రంగా దెబ్బ తీస్తున్నదన్నార. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎంతోమంది నాయీబ్రాహ్మణులు అనాదిగా వస్తున్న కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నార న్నారు. వృత్తి దారుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే జీఓ జారీ చేయాలని, కార్పొరేట్ ఛీప్ అండ్ బెస్ట్ సంస్థను నిషే ధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు గడుల వెంకటే శ్వర్లు, బీఆర్ఎస్ సిద్దిరాములు, నదీమ్, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జి. రాజు, వివిఎస్ఆర్ వెంకట్, గడ్డం రవీందర్, హరికృష్ణ, ప్రసాద్, రవి, రేనయ్య, కె. పరమేష్, తిరుపతి, శ్రీనివాస్, భిక్షపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులతో బుచ్చిరెడ్డి

ఆర్థిక కారణాలతో ఎవరి చదువూ ఆగిపోకూడదు

● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరిగారి బుచ్చిరెడ్డి

షాపూర్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చౌదరిగారి బుచ్చిరెడ్డి పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించారు. సూరారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, తన ప్రాథమిక విద్యాభ్యాసం కూడా ప్రభుత్వ పాఠశాలలోనే జరిగిందన్నారు. ఆర్థిక కారణాలతో ఎవరి చదువు ఆగిపోకూడదని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తాను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించానని తెలిపారు. హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్‌కుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కోసం తాము చేసే కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే, అంజి, పాఠశాల హెచ్‌ఎం ప్రతిమ, ఉపాధ్యాయులు, నరసింహ, వంష మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఈశ్వరయ్య సూరారంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం సందర్శించారు. ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ జస్టిస్ ఈశ్వరయ్యకు ఉమామహేశ్వరస్వామి ఫొటో కూడిన జ్ఞాపికను అందజేశారు.
- షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి



రోడ్డు మధ్యలో విరిగిపోయిన ప్లాస్టిక్ పోల్స్

విరిగిన ప్లాస్టిక్ పోల్స్‌ను పట్టించుకోరా?


గాజులరామారం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు రోడ్డు మధ్యలో ప్లాస్టిక్ పోల్స్‌ను ఏర్పాటు చేశారు. అయితే, అవి విరిగిపోయి 8 నెలలు అవుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. గాజులరామారం డివిజన్‌లోని మల్లారెడ్డినగర్ కాలనీకి ఆనుకొని ప్రధాన రోడ్డులో గత సీఐ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి, ప్లాస్టిక్ పోల్స్ ఏర్పాటు చేశారు. వాహనాల తాకిడికి అవి మొత్తం పాడైపోయాయి. దీంతో రాత్రి సమయంలో వేగంగా వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి, విరిగి పోయిన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

తవ్వి వదిలేశారు!

● నిజాంపేట రాజీవ్‌గృహకల్పలో ప్రమాదకరంగా గుంతలు
● ఆగిన డ్రైనేజీ పైప్‌లైన్, సీసీ రోడ్డు పనులు
● పట్టించుకోని అధికారులు



నిజాంపేట రాజీవ్‌గృహకల్పలో 70వ బ్లాక్ వద్ద డ్రైనేజీ కోసం తవ్వి వదిలేసిన గొయ్యి



రోడ్డు మధ్యలో తవ్విన గుంతల్లో రాత్రి సమయంలో పడి పోయిన వ్యక్తి

నిజాంపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : డ్రైనేజీ పైప్‌లైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపి వేయడంతో నిజాంపేట రాజీవ్ గృహకల్ప వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

● బాచుపల్లి ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద నుంచి డ్రైనేజీ పైప్‌లైన్‌ను నిజాంపేట రాజీవ్ గృహకల్పలోని 70వ బ్లాక్ నుంచి 74వ బ్లాక్ మీదుగా తీసుకెళ్లి, రాజధాని స్కూల్ వద్ద ఉన్న డ్రైనేజీలో కలిపే ఉద్దేశంతో నిజాంపేట్ కార్పొరేషన్ అధికారులు రెండేళ్ల క్రితం పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. కొంత మేర పైప్ లైన్ పనులు పూర్తి చేయగా, మరో 100 నుంచి 200 మీటర్ల దూరంలో పని చేయాల్సి ఉండగా నిలిపివేశారు. అర్ధంతరంగా ఎందుకు ఈ పనులు నిలిపివేశారో చెప్పేవారే కరువయ్యారని స్థానికులు అంటున్నారు. ఈ పనుల గురించి కార్పొరేషన్ అధికారులు అసలు పట్టించుకోవడం లేదని, కాంట్రాక్టర్ ఎవరో తెలియడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● 74వ బ్లాక్ ముందు తవ్వి వదిలేసిన పెద్ద గొయ్యిలో రాత్రి సమయంలో ఆ మార్గంలో రాకపోకలు సాగించేవారు పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. అసలే ఆ ప్రాంతంలో వీధి లైట్లు వెలగడం లేదని, చీకటిగా ఉండటంతో ప్రతి రోజూ ఎవరో ఒకరు ఆ గొయ్యిలో పడిపోతున్నారని స్థానికలు చెప్తున్నారు.

● ఒకేసారి డ్రైనేజీ పైప్‌లైన్ వేసి, ఆ తర్వాత సీసీ రోడ్డు వేయాలి. 54వ బ్లాక్ మొదలుకొని 74వ బ్లాక్ వరకు పైప్‌లైన్, సీసీ రోడ్డు పనులు పూర్తి కావల్సి ఉంది. కాంట్రాకర్లు గోతులు తవ్వి, పనులు పూర్తి చేయకుండా ఆరు నెలలుగా అలాగే వదిలేశారు. దీంతో రాజీవ్‌గృహకల్ప వాసులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని వారు వాపోతున్నారు. ముఖ్యంగా 74వ బ్లాక్ వద్ద ఉన్న పెద్ద గొయ్యి వల్ల అక్కడ నివాసముండే వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తి చేసి, చెరువులోకి కలిపితేనే ఈ రెండు బ్లాక్‌ల వద్ద ఉన్న డ్రైనేజీ సమస్యలు పరిష్కారమవుతాయని అంటున్నారు. అధికారులు వెంటనే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆ రోడ్డులో వెళ్లాలంటే భయమేస్తోంది



రాజీవ్‌గృహకల్పలోని 54వ బ్లాక్ నుంచి 74వ బ్లాక్ వరకు చేపట్టని డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆరు నెలలుగా నిలిపేశారు. ఈ పనుల కోసం రోడ్డును తవ్విన అధికారులు మరమ్మతులు చేపట్టకుండా వదిలేశారు. రాత్రి సమయంలో 74వ బ్లాక్‌లోకి వెళ్లేవారు అక్కడి పెద్ద గొయ్యిలో పడి గాయాలపాలవుతున్నారు. వీధి దీపాలు కూడా వెలగడం లేదు. దీంతో ఆ రోడ్డులో వెళ్లంటేనే భయమేస్తోంది.

- రామ్మోహన్ (అయ్యప్పస్వామి) రాజీవ్‌గృహకల్ప, 74వ బ్లాక్

త్వరగా పనులు పూర్తి చేయాలి



రాజీవ్ గృహకల్పలోని 54వ బ్లాక్ నుంచి 74వ బ్లాక్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్, అదే విధంగా రోడ్డు పనులను కార్పొరేషన్ అధికారులు రెండేళ్ల క్రితం మొదలు పెట్టారు. ఆ పనులు పూర్తి కాలేదు. ఆరు నెలలుగా ఆ పనులను మొత్తానికి గాలికి వదిలేశారు. పైప్‌లైన్ వేసేందుకు తవ్విన మట్టిని రోడ్డు పైనే వేశారు. దానికి తోడు అక్కడ ఏర్పడిన గుంతల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు త్వరగా డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నా.

- దేవమ్మ, రాజీవ్‌గృహకల్ప, 74వ బ్లాక్



ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీశైలంగౌడ్



జగద్గిరిగుట్టలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎన్ఎస్‌యూఐ మాజీ ప్రధాన కార్యదర్శి సాయికుమార్ పటేల్



కొంపల్లిలో ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రశాంత్‌గౌడ్ తదితరులు

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

కుత్బుల్లాపూర్ జోన్ బృందం(ఆంధ్రజ్యోతి): భారత దేశపు మొదటి, ఏకైక మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ జయంతిని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఇందిరాగాంధీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ సమైఖ్యత, సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయకురాలు అని అన్నారు. గరిబీ హఠావో నినాదంతో పాటు , రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, సాంకేతిక రంగం అభివృద్ధి, బ్యాంకుల జాతీయకరణ చేయడంతో పాటు పేదల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేశారని ఆయన అన్నారు.

● కొంపల్లి మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతిని జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. ప్రశాంత్‌గౌడ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు..



రోడ్డుపై నిలిచిన నీటిలోంచే వెళ్తున్న వాహనదారులు

రోడ్డుపై నిలిచిన నీరు.. రాకపోకలకు అవస్థలు

గాజులరామారం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : అధికారులు ప్రణాళిక లేకుండా అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని కైలాస్‌హిల్స్ మన ఆస్పత్రి రోడ్డులో మురుగు నీరు రోడ్డుపై చేరి దుర్వాసన రావడమే కాకుండా, ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు జారి పడుతున్నారు. కొన్ని రోజుల క్రితం పై కాలనీల నుంచి వచ్చే వరద, మురుగు నీరు వెళ్లేందుకు అధికారులు రోడ్డు మధ్యలో నుంచి బాక్స్ నాలాను ఏర్పాటు చేశారు. ఈ నాలా ఎత్తుగా ఉండటం, రోడ్డు కిందికి అవ్వడంతో పై కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్డుపై చేరుతోంది. దీంతో రోడ్డంతా ధ్వంసమై కంకర తేలడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మురుగునీరు రోజుల తరబడి రోడ్డుపై ఉండటం వల్ల ఇబ్బందికరంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ఈ మురుగు నీరు వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



శస్త్రచికిత్స చేయించుకున్న రోగితో వైద్యులు

'మల్లారెడ్డి నారాయణ'లో అరుదైన శస్త్రచికిత్స

షాపూర్‌నగర్, నవంబర్ 19(ఆంధ్రజ్యోతి): సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేసి 79 ఏళ్ల వృద్ధుడికి పునర్జన్మనిచ్చారు. ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వృద్ధుడికి సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రకాష్ అజ్మేరా నేతృత్వంలోని బృందం అత్యంత అధునాతన ట్రాన్స్ క్యాథెటర్ ఏఓర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్(టవి) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించింది. డాక్టర్ ప్రకాష్ అజ్మేరా తక్కువ కోతతో కూడిన టవి ప్రక్రియ ద్వారా ఓపెన్‌హార్ట్ సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు. సకాలంలో రోగికి శస్త్ర చికిత్స చేసి వైద్యసేవలందించి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ భద్రారెడ్డి, వైస్ చైర్మన్ ప్రీతిరెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.



నూతన కమిటీని సన్మానిస్తున్న అడ్‌హాక్ కమిటీ సభ్యులు

మోడల్ కాలనీగా భగత్‌సింగ్‌నగర్

కుత్బుల్లాపూర్, నవంబర్ 19 (ఆంధ్రజ్యోతి): చింతల్‌లోని భగత్‌సింగ్‌నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా పచ్చిమట్ల నరేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం అడ్‌హాక్ కమిటీ సభ్యులు కాలనీలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మన్ లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ, భగత్‌సింగ్‌నగర్ ను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సత్యం, ఎల్లారెడ్డి, గణేష్‌గౌడ్, నాగభూషణం పాల్గొన్నారు.



విద్యార్థులతో ఏవీ రావు తదితరులు

విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ

గాజులరామారం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కన్జ్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఏవీ రావు బుధవారం గాజులరామారం బాలయ్యనగర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీకేంద్రంలోని చిన్నారులకు బ్యాగ్‌లు అందజేశారు. సమాజ సేవకుడు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏవీ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాలయ్యనగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇడగొట్టి నగేష్, ఉపాధ్యాయులు హరిత, జయమ్మ, బస్తీ సభ్యులు పార్వతి, గంగయ్య, సాయిలు, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.



జలమండలి ఎండీకి నిధుల మంజూరు లెటర్‌ను అందజేస్తున్న బీజేపీ నాయకులు

డ్రైనేజీ పనులకు రూ.99 లక్షల ఎంపీ నిధులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : సుభాష్‌నగర్ డివిజన్‌లోని సూరారం కాలనీ ఓం జెండా సమీపంలో మురుగు నీటి సమస్య పరిష్కారం కోసం ఎంపీ నిధుల నుంచి రూ. 99 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన లెటర్‌ను హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డికి ఆయన కార్యాలయంలో బీజేపీ నాయకులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మురుగు నీటి సమస్యతో కొన్నేళ్లుగా జనం ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యను నేటికీ పరిష్కరించలేదన్నారు. ఈ విషయాన్ని ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన రూ. 99 లక్షలు ఎంపీ నిధులు మంజూరు చేసి తొందరగా పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మారి గణేష్, బైండ్ల రాము, అంగడి మల్లేష్, పులి బలరామ్, రాచకొండ రాజు, మంద మహేష్ పాల్గొన్నారు.

రెడీమిక్స్ లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి

పేట్‌బషీరాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రెడీమిక్స్ లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోయినపల్లి యాదమ్మనగర్‌కు చెందిన కిషన్‌చంద్ శర్మ (38) గుండ్ల పోచంపల్లి లోని ఫార్చ్యూన్ ఆర్ట్ ఫ్యాక్టరీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం విధులకు వెళ్లి సాయంత్రం ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా మార్గంమధ్యలో దూలపల్లి చర్మస్ రోడ్డులో ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో రెడీమిక్స్ లారీ డ్రైవర్ వాహనాన్ని అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో రోడ్డుపై పడిపోయిన కిషన్ చంద్ శర్మ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు చేతన్ శర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం గాంధీ ఆసుపత్రికి తరలించారు.



రాజీవ్‌గాంధీనగర్‌లో రోడ్డుపై ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగిస్తున్న మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు

రోడ్డుపై ఆక్రమణల తొలగింపు

నిజాంపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో రోడ్డుపై అక్రమంగా వెలిసిన షెడ్లను మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు, నిజాంపేట టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. ఆక్రమణల కారణంగా రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతోందని, ఆక్రమణలపై అనేక ఫిర్యాదు వస్తున్న నేపథ్యంలో వాటిని తొలగిస్తున్నామని సీఐ ప్రశాంత్ తెలిపారు. ఇక నుంచి రోడ్డు ఆక్రమణలకు పాల్పడి, వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేస్తే, కేసులు నమోదు చేస్తామని సీఐ ప్రశాంత్ అన్నారు.